విజయ

డాక్టర్ మూర్తి ఈజీచెయిర్‌లో కూర్చున్నాడు. తను ఆ పల్లెకువచ్చి సరిగ్గా సంవత్సరం అయింది. ఈలోగా ఎంతో నేర్చుకున్నాడు. బీదరికమూ, నిరక్షరాస్యతా పీక్కుతింటున్న పల్లెటూళ్ళ ఎన్నాళ్ళిలా బాగుచేస్తే నవనాగరీకులతో సమానంగా వృద్ధిచెందుతాయి? సంప్రదాయాలూ, మూఢనమ్మకాలూ, జాతరలూ ఇంకా వీళ్ళ మనసుల్లో వదలకుండా వున్నాయి. తుడిచినకొద్దీ బూజు పడుతూంది.

తను గతంగూర్చి చింతించటంలేదు. లాంగ్‌ఫెలో అన్నట్లు గతాన్ని గతంలోనే పూడ్చిపెట్టాడు. భవిష్యత్ తెలియని అగాధం. కన్పించని కాంతి. ప్రస్తుతం వర్తమానంలోనే శాంతి......

సిగరెట్ వెలిగించి, అగ్గిపుల్ల పారేశాడు. ఆరిపోయిన పుల్లనుంచి ఇంకా కొంచం పొగ వస్తూవుంది. గతంలోంచి వ్యక్తులూ, సంఘటనలూ అప్పుడప్పుడూ వర్తమానంలోకి ఉబికినట్లు.....

చిన్ని కాబోలు పాట పాడుతూ అంట్లు తోముతూంది. మొదటిసారిగా తనా వూరు వచ్చినప్పుడు మునసబు నాయుడుగారు తన్ను రోడ్డు ప్రక్కన బస్సు ఆగగానే కలిశారు. వెనకాల అతని పాలేరు, తోటమాలి వగైరా వెంకన్న, కరణంగారూ కన్పించారు.

తను "కుటుంబంతో సహా" రాలేదని మొదటనే చెప్పుకున్నాడు తను....మునసబుగారు నవ్వారు. "అయితే మరీ మంచిది.... మా చిన్నోడికి తోటలో గదివుంది. దాంట్లో వుండండి" అన్నాడు నాయుడుగారు—తాను ఎంతో ప్రయత్నం చేశాడు. ఎవరికీ ఋణపడకూడ దిక్కడ....గ్రామాల్లో 'పార్టీలు' తనకి తెలీనివిగావు....

"మీరేందో ఆలోచిస్తావుండారు .... మావూళ్లో పార్టీలేంలేవులెండి.....మీకేమీ భయంలేదు....గదిలో వుండండి....వేళకి ఇంటికాడ్నించి కారియర్ పంపుతారు....తినండి...." అన్నాడు మునసబు నాయుడు. తను ఒప్పుకున్నాడు.

తను ఊళ్లో డిస్పెన్సరీ తెరిచేశాడు. చుట్టుప్రక్కల దాదాపు నాలుగయిదు చిన్న చిన్న గూడేలు, పల్లెలు ఉన్నాయి. ప్రొద్దున్నే తయారయేవాళ్ళు అందరూ....పంన్రెండు గంటలదాకా చేయి తీరేది కాదు. ఒంటిగంటకు ఇంటికొచ్చేసరికి క్యారియర్ పెట్టుకుని కూర్చునివుండేది చిన్ని....

చిన్ని .... నవ్వుకున్నాడు మూర్తి. ప్రపంచంలో ఎవరికయినా నా అన్న వాళ్ళెవరో ఒకరుంటారు.... చిన్నికి మాత్రం లేరు....అది ఎవరిబిడ్డో తెలీదు. నాయుడిగారిదగ్గర కమతంలో తిరుగుతూ వుండింది. పదహారేళ్ళుంటాయి. ఇంకా చలాకీగా అటూ, ఇటూ తిరుగుతూ, తనకు సహాయం చేస్తూ వుంటుంది. తోటలో తన గదికి కొంచెందూరంగా దాని గుడిసె.

ఈ సంవత్సరంలో తనకు దాంతో బాగా పరిచయం ఏర్పడింది. అమాయకత్వం చిన్ని గుణం....

"ఈ ప్రపంచంలో నీలాటివాళ్ళు బ్రతకలేరు" అనుకున్నాడు మూర్తి చిన్నిని చూసి.

నాయుడిగారి పాలేరు వెంకన్న దానికి కాబోయే మొగుడు.

"ఏమే చిన్నీ! వెంకన్నేడీ?" అని అడిగేవాడు తను నవ్వుతూ.

"వాడేడ బీడీలు దాగుతున్నాడో" అనేది సిగ్గు పడుతూ.

వెంకన్నకు ప్రాణం అది. వాడు తోటకు మాలి.... పొలాల్లో దున్నడాలూ, నాటడాలూ, ఊర్పులంతా వాడి చేతిమీద జరగాల్సిందే. ఇరవయ్యేళ్ళులేని వెంకన్నంటే నాయుడికి చాలా ఇష్టం .... నాయుడిగారి

—39 వ పేజీ చూడండి

మీద పెదవిచేర్చి 'చెప్పనా మరి?' అని మళ్లీ అడిగాడు.

వెనోనా అతనికేసి చురచుర చూసి 'ఇంకా ఎందుకీ ఆలస్యం! త్వరగా చెప్పు మరి!' అని చిరాకు పడింది.

అంతలోనే పడమటిగాలి ఆమె కళ్ళకేసి చూసి 'అయ్యో! నీ కళ్ళల్లో పుప్పొడిపడింది. కొంచెం ఊదనీ!' అని కళ్ళమీద పెదవిచేర్చి నెమ్మదిగా 'ఉఫ్' అన్నాడు.

వెనోనా ఇంకా బాగా చిరాకుపడి 'నా కళ్ళజోలి నీ కెందుకుగానీ ముందు ఆ అందకత్తె పేరుచెప్పు!' అని గట్టిగా గద్దించింది. పడమటిగాలి మరి గత్యంతరం లేక నెమ్మదిగా వినబడీ వినబడనట్టుగా 'ఇదిగో ఆమె పేరు చెబుతున్నాను. జాగ్రత్తగా విను మరి! 'వెనోనా' అన్నాడు.

వెంటనే వెనోనా అతని పట్టు తప్పించుకుని దూరదూరంగా జరిగి కూర్చుంది.

'ఇంకా ఏదో కొత్త కథ చెబుతావనుకున్నాను. ఇంతా చేసి నా కథేనా? నా కక్కర లేదు!' అని లేచి నిలబడి చెంగున గంతేసి అక్కడినించి వెళ్ళిపోవాలని ప్రయత్నించింది.

కాని అంతలోనే పడమటిగాలి తిరిగి చెయ్యి దొరకపుచ్చుకుని వెనోనాను తన సరసన కూర్చోబెట్టి ఒక సరికొత్త కథ మొదలుపెట్టాడు. వెనోనా ఆ కథ వింటూ చీకటి పడిందన్న మాటే మరిచిపోయింది. కాని ఆకాశంలో నక్షత్రాలకేసి చూసి ఉలిక్కిపడి లేచి 'అమ్మో! బాగా చీకటిపడింది! నేను వెళ్ళిపోవాలి. లేకపోతే మా అమ్మ కోప్పడుతుంది.' అంది.

పడమటిగాలి 'మరి కథ కొనకంటా విని నెమిలి నృత్యం చూడవూ?' కళ్లల్లో కళ్లు పెట్టి అడిగాడు.

'మళ్లీ రేపు వస్తానులే!'

'అయితే రేపురాత్రి మీ అమ్మ బాగా నిద్రపోయిన తర్వాత లేచి పండువెన్నెల్లో ఇక్కడికి రా! అప్పుడు నెమలి పురివిప్పి ఆడితే ఎంత బాగుంటుందో తెలుసునా? ఇసక తిన్నెలో ఇంద్రధనుస్సులు నృత్యం చేసినట్టుంది!'

'అమ్మో! మా అమ్మకిగాని తెలిస్తే నన్నుమరి బతకనిస్తుందా?'

'భయం లేదులే! మళ్ళీ తెల్లవారకుండా నిన్ను మీ ఇంటి దగ్గర దిగబెడతానులే. త్వరగా వెళ్లు మరి! ఎందుకింత ఆలస్యమయిందని మీ అమ్మగాని అడిగితే కులాసాగా ఏటి ఒడ్డున పచార్లు చేస్తున్నానని చెప్పు. తెలిసిందా?' 'వెనోనా అలాగే' అని చెంగున గంతేసి అక్కడినించి వెళ్లిపోయింది!

ఇంకా ఉంది

కుమారుడు చిన్నోడు —బ్రతికుంటే వెంకన్నంతే వుండేవాడని అనేది చిన్ని....

'షెల్లీ' పద్యం ఒకటి జ్ఞాపకం వచ్చింది. "ఎడారిలో తాను ఒక్కడూ మిగిలిపోతే ముండ్లకంపనన్నా ప్రేమిస్తాను కాని ప్రేమించకుండా వూరుకోలేను" అని......

ఆమధ్య రెండుసార్లొచ్చాడు పట్నంనుంచి రెడ్డి. హాస్పిటల్‌లో ఆర్డర్లీ .... ఎవరికీ దొరకడు...ఎప్పుడూ చెలాకీగా తిరుగుతూంటాడు. ప్రపంచాన్ని ఎదిరించే సామర్థ్యం, తెలివీ, ధైర్యమూ అతనిలో కన్పిస్తాయి. మొదటిసారి వచ్చినప్పుడు ముళ్ళమీద కూర్చున్నట్లు కూర్చున్నాడు ఆ తోటలో.

"ఏందిసార్! పొయిపోయి అడియిలో బడ్డారె! సినిమాలేదు—రేడియోలేదు....పాడుకొంప" అన్నాడు విచారంగా.

"డాక్టర్లకు ఏ అడవైనా ఒకటేకదా రెడ్డి!"

"ఏందిసార్! మీబోటోళ్ళు ఈ వయసులో సల్లగా తారురోడ్లమీద కార్లో దిరగాల్సిందిబోయి ఈ ఎండా వానల్లో గొల్లెంటబడి, కంపా, డొంకా దాటుకుంటూ దిరగడవేందిసార్......" అన్నాడు రెడ్డి.

చిన్ని కన్పించింది వాడికి. దానివేపే చూచాడు.

"అబ్బో! మా సెలాకీపిల్లే" అన్నాడు.

"ఏం! పెండ్లి చేసుకుంటావా? అడగమంటావా ఏం?"

ఆకులూ-ముళ్ళూ

25-వ పేజీ తరువాయి

"ఛా! పల్లెటూరిది! మాంచి పట్నవాసం పిల్లని వదిలి ఈ మట్టికంపేం ఖర్మసార్ నాకు!" అన్నాడు వాడు. మూర్తి నవ్వుకున్నాడు.

ఆరోజు డిస్పెన్సరీనుంచి వచ్చేసరికి రాత్రి తొమ్మిదయింది. రెడ్డి కన్పించలేదు....

"రెడ్డి....రెడ్డి...." అని పిలిచాడు తను....

"వస్తుండా...." అన్నాడు రెడ్డి తోటలోంచి వచ్చి.

"జాగ్రత్త రెడ్డి! పాములుంటాయి! పల్లెటూరిది....మన పట్నంకాదు...." అన్నా డతను.

రెడ్డి మాట్లాడలేదు .... ఇద్దరూ కారియర్ లోంచి భోంచేశారు...ప్రొద్దున్నేలేచి బస్సుకుపోయాడు రెడ్డి....మళ్ళీ రెండు నెల్లకుకాని అతను రాడు...

మూర్తికి రెడ్డివెళ్ళిపోయిన తర్వాత మనసంతా అదోలాగు అయింది. రెడ్డి ఎంత సరదాగావుంటాడు! అతనూ తనలాగు గతాన్ని మరిచిపోడానికి ప్రయత్నించుతూ వుండాలా ప్రతిక్షణం? అతనికేం ఖర్మ! రెడ్డి అన్నమాటలు నిజమనిపించాయి. ఈసరికి తను పట్నంలో ప్రాక్టీసుపెట్టి, హాయిగా తిరగాల్సింది....రంగునీళ్ళు పోసినా మంచి రూపాయలే ఇస్తారు పట్నం ప్రజలు....ఎలాగూ నాగరీకులు కదా!

కాని తనకా జన సమ్మర్దం, కృత్రిమ వాతావరణం పడదు. స్వేచ్ఛ, నిరాడంబర జీవితండాక్టరుగా తన పని నిర్వర్తించుకోవడం.... ఇంతే తనకు కావల్సింది....ఈ ప్రజలంతా తనమీద ఎంతో ఆశలు పెట్టుకుని వస్తారు....పాముకాట్లు, మలేరియా, మశూచి, దెబ్బలు—అన్ని రోగాలూ తనకు చూపుతారు. కుదిరేదాకా తనమీదే ఆధారపడతారు... తర్వాత ఎన్నాళ్ళయినామర్చిపోరు....రూపాయనోట్లతో తన ఋణాన్ని చెల్లించరు .... పైరుగాలిలాంటి స్వచ్ఛమైన మనసుల్లో దాచుకుంటారు.... కృతజ్ఞతని....

* * *

చాలా రాత్రయింది. మూర్తికి ఏమీ తోచటం లేదు. యాంత్రికంగా పని సాగిస్తూ వున్నాడతను. ఇంజక్షన్‌లూ, మందులూ అయిపోతున్నాయి. కొందరు బాగుపడుతున్నారు.... కొందరు హఠాత్తుగా తిరిగిపోతున్నారు. జీవన్మరణాల పోటీ.... చుట్టూతా కీచురాళ్ళ ధ్వని. పొలంలోంచి నక్కల అరపులు అప్పుడప్పుడూ విన్పించుతున్నాయి.... సిగరెట్ అవతల పారేశాడు. డాక్టర్ మూర్తి. అగ్గిపెట్టెకోసం జేబు తడిమాడు.

చిన్నపిల్లల ప్రశ్నోత్తరాలు

1. ప్రపంచపు జనాభా ఎంత ?

2. ఏ మిఠాయిలు మీకు మీ బొమ్మ విలువనిస్తాయి ?

నైజామ్ నుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్,
హైదరాబాదు (ఎ.పి.)

NSZ-1310 TG

కల్ కెమికోవారి

కాస్టొరాల్

ముచ్చటగా జుట్టు ముడుచుకోడానికి

కల్ కెమికోవారి కాస్టొరాల్ను రాసుకొని ఆమె జుట్టును ముడుచుకుంటే, ఎంత అందంగా కనుపిస్తున్నదో చూడండి.

కాస్టొరాల్ అసమాన్యమైన గుణాలు ఆమెకు తెలుసు. ప్రకృతి సహజమైన మువాసనలిచే నూనెలు ఇందులో వున్నందున జుట్టు ఒత్తుగా ఏపుగా పెరగడానికి ఇది దోహదమివ్వగలదు.

CAS 1/61-65 TE

ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా - 29

సౌత్ ఇండియా ఆఫీసు : 5/149, బ్రాడ్వే, మద్రాసు - 1.

ఆకులూ—

ఎక్కడ్నించో సన్నగా ఏడుపు వినిపించింది. అతనికి. వూపిరి బిగపట్టి విన్నాడు. సందేహంలేదు. ఎవరో వెక్కి వెక్కి ఏడుస్తున్నారు. ధ్వని వచ్చినవేపు చూశాడు మూర్తి. చిన్ని గుడిసె కన్పించింది. వెన్నెల్లో సగం కూలిపోయిన గుడిసెలోంచి దీపం కాంతిని బలహీనంగా వెదజల్లుతూంది బయటికి.

తలుపు దగ్గరగావేసి, టార్చిలైటు చేతపట్టి, అటువేపు బయలుదేరాడు. నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ ఏడుపు నెమ్మదిగా, సన్నగా వినవస్తూంది. తలుపు దగ్గర తటపటాయిస్తూ నిలబడ్డాడు మూర్తి. లోనికి తొంగిచూచాడు.

కుక్కిమంచంమీద తలపెట్టుకుని కూర్చునివుంది చిన్ని. ఆమె తలకు దగ్గరగా పొయ్యివుంది. ప్రక్కనే చెక్క పెమ్మమీద చమురు దీపం వెలుగుతూవుంది. కదిలే దీపపుజ్యోతి గుడిసెలోకి వికృతపు ఛాయల్ని పంపింది....ఏడుపుతో అలిసిపోయిన చిన్ని దేహం వుండి వుండి కంపించింది....ఏడుపు సన్నగా వచ్చింది.

"చిన్నీ" అన్నాడు నెమ్మదిగా మూర్తి ద్వారం దగ్గర్నుంచి. ఉలికిపడిలేచి నుంచుంది చిన్ని. భయం చేత దూరంగాపోయి నిల్చుంది. దీపంకాంతిలో ఆమె శరీరం నీడలు గోడమీద కదిలాయి....

"నేను చిన్నీ" అన్నాడు మూర్తి లోపలికివచ్చి. చిన్ని చినిగిన పమిట సర్దుకుంది. తలవంచుకుని. నిలబడింది అక్కడే. మూర్తి పొయ్యివేపు చూశాడు. "రాత్రి అన్నం వండుకోలేదా?"

తలూపింది అడ్డంగా చిన్ని.

"ఊఁ మరి ఏడుస్తున్నా వెందుకూ?"

సమాధానంగా కూలబడిపోయింది చిన్ని. వళ్ళు కదిలిపోయింది ఆమె ఆక్రందనతో. మూర్తి దగ్గరగా వచ్చాడు. ప్రక్కనే కూర్చున్నాడు.

"చిన్నీ, ఏమిటి? ఏమయింది?" అన్నాడు లాలనగా, అడ్డంగా వద్దన్నట్టు తలూపింది చిన్ని.

"నాతో చెప్పు చిన్నీ! నేను....ఏమయింది? నాయుడుగారి పాలేరు కొట్టాడా? చెప్పు?"

చిన్ని శోకం ఎక్కువయింది. కళ్ళవెంబడి నీరుకారి మట్టిలో ఇంకిపోయాయి.

గాఢంగా నిట్టూర్చి, లేచి నిల్చున్నాడు మూర్తి. ద్వారం దగ్గరగా నిల్చున్నాడు. తలుపు మీద చేయివేసి, క్షణం ఆగాడు.

"భయంగావుంటే నా గదిబయట పడుకో" అన్నాడు. చిన్ని మాట్లాడలేదు. బరువుగా అడుగులు వేస్తూ, గదివేపు పోయాడు మూర్తి. గుడిసె తలుపువేసి.

మూర్తి మరో సిగరెట్ వెలిగించాడు. దాదాపు రెండు నెలలనుంచి చిన్ని అదోమాదిరివుంది. పనులు చేసే వేళలోకూడ పరధ్యానంగా వుంటూంది. మొన్న ఒకరోజు నీళ్ళు తోడకుండా బావిదగ్గరే కూర్చుండిపోయింది. ఎన్నిసార్లో పిలిచింతర్వాతకాని ఈ లోకంలోకి రాలేదు. అప్పుడు కూడా చేత్తో కండ్లు తుడుచుకుంటూ బావిలో చేదవేసింది.

"ఇంకా పసిదేకదా! ప్రపంచంలో ఎవరులేరు పాపం! ఒంటరితనం భరించలేకపోతూంది" అను

కున్నాడు మూర్తి. సాయంత్రం వెంకన్నతో అన్నాడు "ఏం వెంకన్నా, చిన్నికీ, నీకూ ఏమయినా చెడిసిందా?'

వాడదోమాదిరిగా చూచాడు దానివేపు.

"ఏందో దొరా! ఈ మద్దిన మనిసే మారి పోయింది. చనం కూకోదు....కూడు దిందు.... ఏదో ఆలోచన.....ఏందే అంటే జవాబు సెప్పదు.... ఏమో రోగం దొరా....నాకేం దొరకటంలేదు" అన్నాడు వాడు.

"తగూలు పడ్డాయా? ఏమన్నా అన్నావా?"

"యాడిదిదొరా! దాంసంగతి నాకు తెల్దా! నా ప్రాణంబోయినా దాని వంటిమీద ఈగవాల్ని స్తానా?" అన్నాడు వాడు పౌరుషంగా. మూర్తి నవ్వుకున్నాడు.

"అయినాదొరా, ఈ రెండు మూడు నెల్నా ఏందో మాదిరిగుందయ్యా తీరు! దగ్గిర జేరనీదు... ఏడస్తది. మాట్లాడబోతే....నాకేంతోచదు దొరా"

* * *

మూడు నాలుగు నెలలు గడిచాయి.

ఆమధ్య రెడ్డిరాలేదు. మళ్ళీ తన దగ్గరకు. కంట్రాక్టు వ్యవహారాలూ అవీ చూసుకుంటూ వుండి వుండాలి అనుకున్నాడు మూర్తి. అప్పటికి నాయుడుగారి తోటలో అవిశచెట్లు చాలా పొడుగు ఎదిగాయి. వాటికి పురుగు పట్టకుండా వెంకన్న, చిన్ని పొద్దుట్నించి కాచుకుని కూర్చునేవారు.... ప్రతి ఆవిశచెట్టుకూ ప్రాంకించారు తమలపాకు తీగల్ని. కొద్ది కొద్దిగా, దిన దినానికీ తీగలుపాకి అల్లుకున్నాయి. నెలరోజుల్లో అవిసె చెట్లన్నీ పైదాకా తమలపాకులతో నిండిపోయాయి.

"ఏం వెంకన్నా, ఎలావుందిప్పుడు...." అని అడిగాడు ఒకరోజు. తోటకి నీరు పెడుతూన్నాడు వెంకన్న. దారిలోపడ్డరాళ్ళూ, ఆకులూ, కుళ్ళిపోయిన తమలపాకులూ తీసి పక్కన కుప్ప పెడుతున్నాడు వాడు.

"ఏందో దొరా! నిజం చెబుతా ఇనండి! అది చాలా మారిపోయింది దొరా! పొద్దు కూకకూడదు గుడిసెలోంచి బయటికిరాదు....కూడా తాకడంలా. ఎంతసేపూ ఏడుపు....మొన్న అవిశచెట్లకాడ పడి పోయింది....ఎత్తుకుబోయి పండబెట్టినా మంచం కాడ....లేచింది మొదలు నన్ను పొమ్మని ఏపించింది. ఏందో దొరా! పెండ్లికాకముందే ఇట్టావుంది.... అయిన పాట ఇంక...."

"నాతో చెప్పలేదేం వెంకన్నా...." అన్నాడు మూర్తి.

"చెప్పనని ఒట్టేయించుకుంది దొరా" అన్నాడు వాడు.

మాట్లాడకుండా గదిలోకి పోయాడు మూర్తి. చాలా విచిత్రంగావుంది అనుకున్నాడు చిన్ని ప్రవర్తన.

మరుసటిరోజు వెంకన్న మాటల్లో చెప్పాడు జాగ్రత్తగా ఉండమని....

"దొరా! చిరుతపులి తిరుగుతూండది పొలాల్లో! రేత్రిళ్ళ జాగ్రత్త దొరా! నీడల్లో ఉంటది...."

"చిరుతపులి ఎక్కడిదోయ్...." అన్నాడు మూర్తి.

"మీకు తెల్దుగావాల! తోట కవతల వాగుందిదొరా! నీళ్ళ కొస్తది...అబ్బో! చానా జూసినా నేను.... నిన్నరాత్రి గావాల నాయుడిగారి కుక్క ఒకటే మొరుగుడు....పొద్దున చూసినా దొరా....బురదలో కనపడినాయి గుర్తులు....చిరతే అది!"

తలూపాడు మూర్తి. ఒకరోజు కాదుకదా! ప్రతి రోజూ జరిగేదానికి భయం దేనికి. మృత్యువుతో పోటీపడి పరుగెత్తడం, ఓడటం, గెలవటం అన్నీ తనకు తెలిసినవే! ఇదీ ఒక రకం అందులో.

ఆ మరుసటినెల్లో రెడ్డి వచ్చాడోరోజు. సాయంత్రం డిస్పెన్సరీనుంచి వచ్చేసరికి కూచునివున్నాడు. తన్ని చూచి, చుట్ట పారేసి, నవ్వాడు.

"ఏం రెడ్డీ, మర్చిపోయావ్ నన్ను!" అన్నాడు మూర్తి.

"ఏందిలేసార్! ఈనెల్రోజులూ గడిచింది చాలు! అబ్బ! ఏం పని! యాడవచ్చేదానికి వీలుంటేగద!" అన్నాడు రెడ్డి సంచీ ఇస్తూ.

"ఇయ్యి మీ అన్నగారు పంపినారు....ఇది మీరు రాసినారంటనే ఆ మందులు .... పెద్దమ్మగారు మిమ్మల్ని చానా అడిగినారు....బాబూ! తెలీక అడగతా గానీ, ఏందీ యవ్వారం! హాయిగా టౌన్లో కాపురం బెట్టక ఈ యడివిలో....ఏందయ్యా?" అన్నాడు రెడ్డి. మూర్తి మందులు లోపల పెట్టి వచ్చాడు. స్టౌ వెలిగించాడు. కాఫీ మూతతీసి, రేకుకోయ సాగాడు.....నీళ్ళు వేడెక్కుతూన్నాయి.

"సార్.....సిన్నదింకావుండదే ఈడ్నే......" అన్నాడు రెడ్డి నవ్వుతూ బయటకువచ్చి. మూర్తి కిటికీలోంచి చూచాడు. గుడిసెబయట కూర్చుంది చిన్ని. రెడ్డిని చూడగానే గిరుక్కున దిరిగి తోటలోకి పోయింది.

"ఓయబ్బో.....ఇంకానా...." అన్నాడు సన్నగా రెడ్డి మీసాలు తాకుతూ....మూర్తి చూచీ చూడనట్లు కాఫీ తయారుచేయటంలో నిమగ్నుడయ్యాడు.

"రాత్రి కుంటావుగా" అని అడిగాడు మూర్తి కాఫీఇస్తూ రెడ్డికి. రెడ్డి లేచి, అందుకుని, తలూపాడు సాలోచనగా....

మూర్తి నవ్వుకున్నాడు. గుడిసెవేపే ఎంతసేపూ రెడ్డి దృష్టి.... పోయిన సారయితే మరీనూ.

"రెడ్డీ....పెండ్లి చేసుకోవా నీవు...."

రెడ్డి నవ్వాడు చిత్రంగా. తలూపాడు.

"సక్కటి సిన్నది దొరికితేకదా! చేసుకునేది" తోటలోంచి వచ్చింది చిన్ని....

"చిన్నీ...." పిలిచాడుమూర్తి....తలెత్తిచూచింది.

"ఈ గిన్నెలు కడిగిపెట్టుతావా?"

నిశ్శబ్దంగా వచ్చింది చిన్ని. కప్పులు తీసుకుని ఎవరివేపూ చూడకుండా వెళ్ళిపోయింది. గుడిసె దగ్గరకు....రెడ్డి చుట్ట వెలిగించి తోటవేపు నడిచాడు....

ఆరోజు రాత్రి చాలా అలిసిపోయి గది చేరాడు మూర్తి. సాయంత్రం అయిదుమైళ్ళు దిరిగాడు దాదాపు...వచ్చీ రావడంతోనే నాయుడుగారు పంపిన కారియర్ విప్పి, భోంచేశాడు. సిగరెట్ వెలిగించి పడుకున్నాడు. రెడ్డి బయట పచార్లు చేయసాగాడు.

"రెడ్డీ మరిచాను! రాత్రిళ్ళు చిరుతపులి ఒకటి తిరుగుతూంది....బయట జాగ్రత్త" అన్నాడు.

పది నిముషాల్లో నిద్ర పట్టింది మూర్తికి.

* * *

పొద్దున్నే కేకలువిని నిద్రలేచాడు మూర్తి. రెడ్డిలేడు ప్రక్కన. తలుపు దగ్గరగావేసివుంది. తలుపుతీసిచూచాడు మూర్తి. వెంకన్న పరుగెత్తుకుంటూ వస్తున్నాడు చెట్లమధ్యనుంచీ. బయటికి వచ్చాడు మూర్తి ఆతురతగా.

"ఏమయింది వెంకన్నా?" అని అడిగాడు.

"ఘోరం దొరా! రెడ్డిగావాల్ను! చిరత కొట్టింది!"

పరుగెత్తారు ఇద్దరూ తోటలోకి.

ఘోరం కన్పడింది తోటకు పడమర కంచె దగ్గర....అవిసె చెట్లమధ్య ఈగలు మూగుతూ వుండగా పడివుంది రెడ్డి శవం....ముఖంఅంతా



"ఏమిటయ్యా ఊరివీధులనిండా ఎక్కడపడితే అక్కడ చిత్తుకాయితాలు.?"
"ఊరుశుభ్రంగాఉంచాలనికోరుతూ మునిసిపల్ కమిషనర్ గారుపంచిపెట్టిన కాయితాలు ఇవి."

వికృతంగా గాట్లుపడివున్నాయి. కళ్ళు బయటికి వచ్చేశాయి. గడ్డకట్టిన నెత్తురు రూపుమార్చి వేసింది.

"వెంకన్నా, పాలెంపోయి హెడ్ కానిస్టేబుల్ని పిల్చుకురా! దార్లో కరణంగారితో, నాయుడుగారితో చెప్పు"

రాత్రి చుట్ట తాగుతూ పచార్లు చేయటం చూచాడు తను....వెళ్ళవద్దనికూడా చెప్పాడు తను.... ఇలా అవుతుందని తెలుస్తే! చిరుత!

మధ్యాహ్నానికి స్టేటుమెంటు కానిచ్చాడు కానిస్టేబులు. పంచాయతీచేసి, చిరుత కొట్టిందని నిర్ణయించారు. ముఖంనిండా గోళ్లతో పీకినట్లు తెలుస్తూనేవుంది....గుడ్డలూ, జుత్తూ కూడా రేగిపోయి, చిరిగి వున్నాయి....

జరిగిన సంఘటన మూర్తిని కదిల్చివేసింది. ట్రాన్స్ఫర్‌కు పిటీషన్ పెట్టుకున్నాడు....స్వయంగా పోయి డి. యం. వో నూ కలిసి, సరేననిపించివచ్చాడు. మరోనెలలో పట్నం చేరవచ్చునని కొంత తనకుతానే సమాధానం చెప్పుకున్నాడు....

పట్నంనుంచి వచ్చినరోజురాత్రి నిద్ర పట్టలేదు మూర్తికి. సిగరెట్లు పీలుస్తూ పచార్లు చేయసాగాడు.

రెడ్డి మరణం అతన్ని బాధించసాగింది. నవ్వుతూ, చుట్ట తాగుతూన్న రెడ్డి! ఎలా చావాల్సివచ్చింది.... చిన్ని అంటే అంత చులకనా, తమాషా అతనికి.... ఏదో అర్థం కాలేదు అతనికి. పులి కొట్టిందనే అందరూ అంటున్నారు....తనకు నిద్రలో ఏమీ తెలియలేదు.....అరుపులు ఎవరూ వినలేదు..... అసలు చిరుత అతివేగంగా మీదపడుతుందనీ, గొంతు పీకేస్తుందనీ అంటారు....

పచార్లు ఆపాడు మూర్తి. గుడిసెవేపునుంచి మళ్ళీ మూలుగు వస్తూంది ఆవేపు నడిచాడు. ఏమిటో తెల్సుకోవాలి ఈరోజు.

ద్వారందగ్గర నిలబడిపోయాడు. లోపల కుక్కిమంచంమీద మెలికలు తిరుగుతూంది చిన్ని..... దీపం గాలికి కొట్టుకుంటూంది ఆమె కళ్ళవెంబడి నీరు ధారగా కారిపోసాగింది. వెళ్ళి ఆమె చేయి పట్టుకున్నాడు. చిన్ని కండ్లువిప్పిచూచింది....బాధతో 'అబ్బా, అమ్మా' అని అరవసాగింది. మూర్తి ఆశ్చర్యపోయి చూచాడు ఒళ్ళు కాలిపోతూంది.... పైగా....ఆమె గర్భవతి!

మూర్తి మళ్ళీ పరీక్షగా చూచాడు ఆమె శరీరం వేపు....కనీసం ఆరేడు నెలలు వుండాలి! కాని— ఎలా సాధ్యం! చిన్ని ఇన్ని రోజులూ.....

"చిన్నీ....ఏమిటిది ..."

"బాబూ చచ్చిపోతున్నా" అంది చిన్ని ఏడుస్తూ. మెలికలు తిరిగిపోతూవుంది. నోట్లోంచి చొంగ రాసాగింది....మూర్తి త్వర త్వరగా గది చేరుకున్నాడు. మందులసంచీతో సహా తిరిగి గుడిసె చేరాడు. వెంటనే ఒక ఇంజక్షన్ ఇచ్చాడు.....కొద్ది సేపట్లో నిద్రపోయింది చిన్ని. ఆమెకు జాగ్రత్తగా గుడ్డ కప్పి, ప్రక్కనే పడకకుర్చీ వేసుకుని కూర్చున్నాడు మూర్తి.

ఆకులూ—పంజాల్లా

ప్రొద్దు పొడిచింది. పక్షుల అరుపులకి కండ్లు తెరిచాడు. ఎదురుగా నిద్రబోతూ కన్పించింది చిన్ని......నిరెండలో జాగ్రత్తగా చూచాడు...... సందేహంలేదు.....

తను ఇన్నాళ్ళూ చిన్ని వేదన అర్థం చేసుకోలేకపోయాడు! కాని, ఈ దుర్మార్గానికి ఒడిగట్టినవాడెవడు! వెంకన్నా! లేక మరెవరు?

విసుగ్గా లేచి గది చేరుకున్నాడు మూర్తి. ముఖం కడుక్కుని, షేవ్ చేసుకుని స్నానం చేసాడు బావి దగ్గర. డ్రస్ చేసుకుని బయలుదేరాడు.....ఎదురుగా తల వంచుకుని నిల్చునివుంది చిన్ని.

"ఏంకావాలి?" అని అడిగాడు మూర్తి కొంత కఠినంగా. తలెత్తలేదు చిన్ని. అలాగే దగ్గరకు నడిచాడు.

"ఏంకావాలి చిన్నీ...." ఆప్యాయంగా అడిగాడు.

ఒక పుస్తకాల కంపెనీకి ఉత్తరం వచ్చింది. "అదేదో నవల- దానిపేరు గుర్తు రావటం లేదు గాని-వెంటనే పంపండి. ఒక అబ్బాయి ముందు ఒక అమ్మాయిని ద్వేషించి, ఆమె చాలా అందకత్తె అని తెలుసుకున్న తరువాత ప్రేమించి పెళ్ళిచేసుకుంటాడే ఆ నవల!"

కంపెనీ గుమాస్తా ఉత్తరం చదివి ఆముదం త్రాగిన మొహం పెట్టాడు.

బి. అనసూయ (నిడుద్రోలు)

"నాకు బిడ్డవద్దు" అంది చిన్ని ఒక్కసారిగా ఏడుస్తూ.

ప్రూన్పడి నిలబడిపోయాడు మూర్తి.

"అంటే?"

"తలెత్తిచూచింది చిన్ని. కండ్లలో నీరు తిరిగాయి మూర్తికి. తను చేయని నేరానికి ఈ పిచ్చి పిల్ల శిక్ష ఎందుకు పొందాలి? వేరే మార్గంలేదా?

"నాకు బిడ్డవద్దు. మీ ఇష్టమొచ్చిన మందీయండి" అంది. తలవంచుకుని నిల్చున్నాడు మూర్తి.

"ఇప్పుడిహ లాభంలేదు......ఆపరేషన్ చేయాలి" కాస్సేపు చిన్ని మాట్లాడలేదు. మూర్తి భయపడ్డాడు. అబార్షన్ చేయటం—అసలు చట్టరీత్యా తప్పు. తను ఇంతదాకా దొంగ మెడికల్ సర్టిఫికేట్లు కూడా ఇవ్వలేదు ఎవరికీ.

"ఎప్పుడు?" అంది చిన్ని.

మూర్తి తలెత్తిచూచాడు. మంచికోసం తప్పు చేయవచ్చా? డాక్టర్‌గా తను ఏం చేయాలి!

"ఎల్లుండి....ఎవరోతోనూ చెప్పవుకదా!" అన్నాడు. చిన్ని వెళ్ళిపోయింది....భారంగా అడుగులు వేస్తూ, నడిచిపోయాడు మూర్తి.

రెండోరోజురాత్రి ఆపరేషన్‌కి అంతా సిద్ధం చేశాడు.....చిన్ని ఏడవసాగింది. ధైర్యం చెప్పాడు మూర్తి.

ప్రొద్దున్నే వెంకన్నతో రాత్రివేళ చిన్నికి కడుపులో ఆపరేషన్ చేసినట్లు చెప్పాడు.

ఆ తర్వాత మూడు రోజులకు ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ వచ్చాయి మూర్తికి. ఆనందంగా అందుకున్నాడు వాటిని. సరంజామాఅంతా సర్దివేశాడు. వూర్లో అందరికీ సెలవు చెప్పాడు. నాయుడుగారు ఎంతో మెచ్చుకున్నారు. సాయంత్రం బస్సుకి పోవాలనగా, మధ్యాహ్నం భోంచేసి కూర్చున్నాడు గదిలో తృప్తిగా మూర్తి. వెంకన్న వచ్చాడు.

"మళ్ళా ఏనాడో బాబూ తమ దరసనం" అన్నాడు.

"వెంకన్నా,చిన్నినెప్పుడు పెండ్లి చేసుకుంటావు"?

"తమ దయదొరా! ఈ నెల్లోనే! నిన్న అడిగినా! సవ్వింది దొరా! అంతా మాయ! తమ చేతులి సలవ!"

పర్సులోంచి పదిరూపాయలు తీసిఇచ్చాడు మూర్తి.

"పెండ్లికి చిన్నికి చీర కొనిపెట్టు" అన్నాడు. దండంపెట్టి అందుకున్నాడు వెంకన్న నోటుని.

చిన్ని! నవ్వుకున్నాడు మూర్తి....వెంకన్న బాగానే చూచుకుంటాడు....అసలీ సంగతి ఎవరికీ తెలియక్కర్లేదు.....తను ఎవరికీ చెప్పడు—చిన్ని కోసం.... చిన్ని చెప్పదు.....మూడోవాడు......ఎవరు?

వెంకన్ననాయుడిగారింటివేపు పోయాడు దండాలు చెప్పి. తోటలోకి నడిచాడు మూర్తి. ఆఖరుసారి కాబోలు........ఈ అవిశతోటలో ఈ చెట్లమధ్యనే చిన్ని కన్పించింది....

"చిన్నీ నేను పోతున్నాను....మళ్ళీ మనం కలుసుకోము. ఒక్క సంగతి నిజం చెప్పు....నీకు అన్యాయం చేసిన దెవరు? నే నెవ్వరికీ చెప్పను.....ఎవరు?"

చిన్ని ముఖంమీద కారుమబ్బులు నిలిచాయి. అవిశెచెట్లకు తమలపాకులు పెనవేసుకున్నాయి. తలవంచుకుంది చిన్ని జవాబీయకుండా.

"చెప్పు....చిన్నీ.....ఎవరు?"

ఏదో చెప్పబోయి ఆగింది. మూర్తి కదిలాడు.

"రెడ్డి...." కూలబడిపోయింది చిన్ని. మూర్తి షాక్ తిన్నట్లు చూచాడు. రెడ్డి....తనకు తెలుసా?

"మరి రెడ్డి......చిరుతపులి...." మనస్సు ఎదురు తిరిగింది.....కూలబడిపోయిన చిన్ని కుడిచేతికీ, తర్జనికీ ఎండతగిలి తళుక్కుమంది....మూర్తి చూచాడు. చిన్ని రెండు వ్రేళ్ళకీ తమలపాకులు కోసేందుకు ఇనుపగోళ్ళు—పులి పంజాల్లాగా వున్నాయి. ★